# ఉప్పల్ స్టేడియంలో సెల్ ఫోన్ దొంగల అరెస్ట్

- ఇద్దరు కోల్‌కతా వాసుల రిమాండ్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే3:** ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం సన్‌రైజర్స్ హైదరాబాద్ మరియు కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా మొబైల్ ఫోన్ దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులను ఉప్పల్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.నిందితుల నుంచి చోరీకి గురైన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. **ఘటన వివరాల్లోకి వెళ్తే..** నారాయణపేట్ జిల్లా బాబా కాలనీకి చెందిన వ్యక్తి ఈ మ్యాచ్ చూసేందుకు స్టేడియంకు వచ్చారు.మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఆయన తాగునీరు తాగుతుండగా, పక్కనే ఉన్న గుర్తు తెలియని వ్యక్తులు అదును చూసి ఆయన ప్యాంట్ జేబులో ఉన్న 'ఒప్పో' మొబైల్ ఫోన్‌ను దొంగిలించారు.తన ఫోన్ పోయిందని గ్రహించిన బాధితుడు వెంటనే అక్కడే ఉన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. **నిందితుల వివరాలు:** పోలీసుల విచారణలో పట్టుబడిన వారు కోల్‌కతాకు చెందిన వారిగా గుర్తించారు.వృత్తిరీత్యా చేనేత కార్మికులు. **సీసీటీవీ కెమెరాల నిఘాతో పట్టుబడ్డ దొంగలు:** ఫిర్యాదు అందిన వెంటనే ఉప్పల్ పోలీసులు రంగంలోకి దిగారు. స్టేడియం లోపల మరియు వెలుపల ఏర్పాటు చేసిన సీసీటీవీ ఫుటేజీలను నిశితంగా పరిశీలించి, అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితులను గుర్తించారు.

వెంటనే వారిని అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. వారి నుంచి చోరీకి గురైన ఫోన్‌ను రికవరీ చేసి, నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. మ్యాచ్ వీక్షణకు వచ్చే అభిమానులు తమ విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా పోలీసులు సూచించారు.

# మందుబాబులకు డిసిపి హెచ్చరిక

- డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం
- మల్కాజిగిరి కమిషనరేట్ ట్రాఫిక్-I డిసిపి కె.రాహుల్ రెడ్డి, ఐపీఎస్
- మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే
- మల్కాజిగిరిలో 318 మందిపై కేసులు, 17 మందికి జైలు శిక్ష

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే3:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భారీగా మందుబాబులు చిక్కారు. ఏప్రిల్ 26 నుండి మే 2 వరకు కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన ఈ సోదాల్లో మొత్తం 318 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. ఈ మేరకు మల్కాజిగిరి ట్రాఫిక్ డిసిపి (ట్రాఫిక్-I) కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్, వివరాలను వెల్లడించారు. **వాహనాల వారీగా నమోదైన కేసులు:** తనిఖీల్లో పట్టుబడిన వారిలో ద్విచక్ర వాహనదారులే అత్యధికంగా ఉన్నారు. ద్విచక్ర వాహనాలు: 271 ఆటోలు : 10 కార్లు : 37 భారీ వాహనాలు : 0 **మద్యం మోతాదు వివరాలు:** పట్టుబడిన వారిలో ఐదుగురు అత్యంత ప్రమాదకర స్థాయిలో (300 ఎంజీ కంటే ఎక్కువ) మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు పోలీసులు గుర్తించారు. **36 ఎంజీ - 200 ఎంజీ:** 295 మంది **201 ఎంజీ - 300 ఎంజీ:** 18 మంది **301 ఎంజీ అంతకంటే ఎక్కువ:** 5 మంది **కోర్టు తీర్పులు:** 17 మందికి జైలు శిక్ష గత వారం రోజుల్లో కోర్టు ముందు ప్రవేశపెట్టిన కేసుల్లో న్యాయస్థానం కఠిన నిర్ణయాలు తీసుకుంది. మొత్తం 282 కేసులను పరిష్కరించగా అందులో: 17 మందికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు. 18 మందికి జరిమానా,సామాజిక సేవ శిక్షగా ఖరారు చేశారు. 247 మందికి కేవలం జరిమానా విధించారు. **హెచ్చరిక: 10 ఏళ్ల వరకు జైలు శిక్ష:** మద్యం సేవించి వాహనం నడపడం నేరమని ఇది ప్రాణాల మీదకు తెస్తుందని డిసిపి రాహుల్ రెడ్డి హెచ్చరించారు. ఒకవేళ మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైతే, వారిపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్),2023 లోని సెక్షన్ 105 కింద హత్యానేరం కాని సాపరాధ నరహత్య కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. సెక్షన్ 105 కింద గరిష్టంగా 10 ఏళ్ల జైలు శిక్ష భారీ జరిమానా విధించే అవకాశం ఉంది.ప్రజలు బాధ్యతాయుతంగా ఉండాలి అని డిసిపి పేర్కొన్నారు. మద్యం తాగి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ప్రత్యామ్నాయ రవాణా మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.


MALKAJGIRI POLICE COMMISSIONERATE
TRAFFIC ENFORCEMENT – WEEKLY REPORT (26.04.2026 TO 02.05.2026)

A FOCUSED INITIATIVE TO STRENGTHEN ROAD SAFETY AND MAINTAIN UNINTERRUPTED TRAFFIC MOVEMENT

Don't drive under the influence—drive under control.

| S NO | VIOLATION | CHALLANS IMPOSED |
|---|---|---|
| 1 | Cell phone driving | 1484 |
| 2 | Triple riding | 1911 |
| 3 | Over speed | 1174 |
| 4 | Signal jump | 2903 |
| 5 | Wrong side driving | 9638 |
| 6 | Obstruction of carriage way | 12582 |

DON'T DRINK AND DRIVE

DRUNK & DRIVE CASES

| SNO | POLICE STATION | BOOKED CASES |
|---|---|---|
| 1 | Begumpet Tr.PS | 50 |
| 2 | Trimulgerry Tr.PS | 22 |
| 3 | Gopalapuram Tr.PS | 35 |
| 4 | Alwal Tr.PS | 25 |
| 5 | Malkajgiri Tr.PS | 62 |
| 6 | Jawaharnagar Tr. PS | 15 |
| 7 | Uppal Tr.PS | 22 |
| 8 | Kushaiguda Tr.PS | 10 |
| 9 | Ghatkesar Tr.PS | 20 |
| 10 | L.B Nagar Tr.PS | 44 |
| 11 | Vanasthalipuram Tr.PS | 13 |
| | TOTAL | 318 |

A TOTAL OF (282) DD CASES WERE DISPOSED AND (17) DRUNKEN DRIVE WERE SENT TO JAIL LAST WEEK

CONTACT US: 8712662999 https://malkajgiripolice.telangana.gov.in/ @MKJTRAFFIC

DRUNK DRIVING DESTROYS LIVES. THINK. DON'T DRINK & DRIVE.





# ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/రామన్నపేట మే 3:** చిన్నోజు రుక్నమ్మ అనారోగ్యంతో చనిపోవడం ఆమె మృతదేహాన్ని పూలమాలేసి నివాళులర్పించినారు గ్రామ సర్పంచ్ గరిక సత్యనారాయణ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి చెప్పినారు ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం చేసినారు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ ఉప సర్పంచ్ మోటి రమేష్ వార్డు సభ్యులు మొహమ్మద్ అంజద్ గొరిగే శేఖర్ మొహమ్మద్ నాసర్ జిల్లా వెంకటేశం మొహమ్మద్ అక్రమ్ గొలుసుల ప్రసాద్ మహ్మద్ రిజ్వాన్ మొహమ్మద్ జానీ లవణం సాయి తెల్ల ప్రసాద్ ఎండి నజీర్ ఎండి జలీల్ పాల్గొన్నారు


# రోడ్డు వేస్తే 'దారి' చూపాలి.. కానీ వరదను చూపిస్తారా?

- నాలుగేళ్లుగా ఒకే ప్రశ్న.. ప్రతి వానాకాలం అదే ఆవేదన

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్3:** నర్సింహుల పేట మండలం రామన్నగూడెంలో ఓ సామాన్యుడి ఇంటి ముందు నిలుస్తున్న నీరు కేవలం వర్షపు నీరు మాత్రమే కాదు అది ఇంజనీరింగ్ వైఫల్యానికి నిదర్శనం. **శాశ్వత శాపంగా మారిన అసమతుల్యత:** రోడ్డు నిర్మాణం అంటే రాకపోకలు సులభతరం కావాలి. కానీ ఇక్కడ రోడ్డు ఇరువైపులా మిట్టగా,మధ్యలో గుంతగా మారి నీటి కుంటను తలపిస్తోంది.సరైన ప్రణాళిక లేని పనుల వల్ల వర్షం వస్తే చాలు ఆ నీరంతా సహజంగానే పల్లపు ప్రాంతమైన ఆ ఇంటి ముంగిట చేరుతోంది. **నిర్లక్ష్యపు లోతు ఎంత?:** ఒకటి కాదు రెండు కాదు, నాలుగు సంవత్సరాలుగా సమస్య కళ్ళముందే కనిపిస్తున్నా పరిష్కారం కాకపోవడం విచారకరం. వినతులు అందుతున్నాయి కానీ, పనులు మాత్రం మొదలవ్వడం లేదు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, రోడ్డు స్థాయిని సరిచేయకపోవడం వల్ల ఆ యజమాని ఇంటి చుట్టూ జలదిగ్బంధం ఏర్పడుతోంది. **జవాబుదారీతనం ఎక్కడ?:** అధికార యంత్రాంగం కేవలం గణాంకాలపై కాకుండా, క్షేత్రస్థాయిలో సామాన్యులు పడుతున్న ఇబ్బందులపై దృష్టి సారించాలి. ప్రతి వర్షానికీ ఆ ఇంటి యజమాని గుండెల్లో గుబులు పుట్టించే ఈ అసమతుల్య రోడ్డుకు మోక్షం ఎప్పుడు? ఇకనైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపిస్తారని ఆశిద్దాం.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మే 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల చంద్రుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పొదిలా కుమారస్వామి- లత ల కుమార్తె ప్రవళిక -పవన్ కళ్యాణ్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, చంద్రుగొండ సర్పంచ్ బక్కి కవిత నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# రేగుల ఐకేపీ సెంటర్‌లో నిలిచిన వడ్ల కొనుగోళ్లు: ఆందోళనలో రైతన్న

- 20 రోజులుగా ఒకటే లారీ.. మరియు రెండు డీసిఎంలు ఆగిపోయిన 1500 బస్తాలు
- సన్న వడ్లకే ప్రాధాన్యత.. దొడ్డు వడ్ల పరిస్థితి ఏమిటి? అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం



**తొలి అక్షరం/కొడకండ్ల మే 3:** మండలంలోని రేగుల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రం సమస్యల వలయంలో చిక్కుకుంది. కేంద్రం ప్రారంభించి 20 రోజులు గడుస్తున్నా, ఇప్పటివరకు కేవలం ఒకే ఒక్క లారీ మరియు రెండు డీసీఎం ద్వారా మూడు విడతలుగా మాత్రమే వడ్లను మిల్లులకు తరలించడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. ప్రస్తుతం సెంటర్‌లో సుమారు 1500 వడ్ల బస్తాలు తూకం వేసి సిద్ధంగా ఉన్నప్పటికీ, లారీలు రాకపోవడంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షానికి ఆగమై పోతుందేమోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **అధికారుల నిర్లక్ష్యం - ఇన్చార్జిల నిస్సహాయత:** ఈ కొనుగోలు కేంద్రాన్ని పర్యవేక్షిస్తున్న ఐదుగురు మహిళా సంఘాల సభ్యులు (ఇన్చార్జులు) తెలిపిన వివరాల ప్రకారం.. ప్రతిరోజూ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి లారీల కొరత గురించి మొరపెట్టుకుంటున్నా, వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. మేము అధికారులను అడుగుతున్నా వారు సరైన స్పందన ఇవ్వడం లేదు, లారీలను పంపడం లేదు అని వారు వాపోతున్నారు.రైతుల ప్రధాన సమస్యలు ఐకేపీ సెంటర్‌లో కేవలం సన్న రకం వడ్లను మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి తరలిస్తున్నారని, దొడ్డు వడ్లను అలాగే పట్టించుకోకుండా వదిలేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.తేమ శాతం వచ్చినా 15 రోజులు క్రితమే వడ్లు ఎండి, తేమ శాతం సరిగ్గా ఉన్నప్పటికీ కాంటా వేయడంలో జాప్యం జరుగుతోంది ఆరోపిస్తున్నారు. ఆకాశం ఎప్పుడు మేఘావృతమవుతుందో తెలియక, వడ్లు తడిసిపోతాయేమో అన్న భయంతో రైతులు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. అలాగే వడ్లను శుభ్రం చేసే మిషన్లు సరిగ్గా లేకపోవడం, కేవలం ఒకే మిషన్ ఉండటంతో రైతులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. అలాగే టార్పాలిన్లు, కూలీల కొరత కూడా వేధిస్తోంది ఆరోపిస్తున్నారు రైతులు. ఇప్పటికే సీజన్ ఆలస్యమవుతోంది, ఇలాగైతే మళ్ళీ తదుపరి పంటను ఎప్పుడు ప్రారంభించాలి అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వెంటనే తగినన్ని లారీలను ఏర్పాటు చేసి నిల్వ ఉన్న 1500 బస్తాలను మిల్లులకు తరలించాలి. అలాగే సన్న వడ్లతో పాటు దొడ్డు వడ్లను కూడా సమానంగా కొనుగోలు చేయాలి అని, ఐకెపి సెంటర్ మరొక క్లీనర్లు మరియు కనీస వసతులు కల్పించాలి అని,అధికారులు ఇకనైనా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించకుండా, యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని రేగుల గ్రామ రైతాంగం డిమాండ్ చేస్తోంది.



# గ్రామ దేవత (బొడ్రాయి) పూజ కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

- మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మే 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రామన్నకుంట తండాలో జరుగుతున్న గ్రామ దేవత (బొడ్రాయి) ప్రతిష్ఠాపన పూజ కార్యక్రమానికి హాజరై పూజ నిర్వహించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుడ్య తిరుమల్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి గ్రామ సర్పంచ్ దంపతులు గూగులోత్ రేణుక,వీరన్న ఉప సర్పంచ్ పూల్య వనం యకాంతం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్ మాజీ సర్పంచ్ రవి పెద్దలు పాల్గొన్నారు.

